క్లుప్తంగా

శ్రీశైలానికి శివస్వాములు



కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి నుంచి శుక్రవారం శివస్వాములు శ్రీశైలం బయలుదేరివెళ్లారు. మాలధారణ వేసిన స్వాములు మల్లికార్జున స్వామి ఆలయంలో ఇరుముడి, ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీశైలంకు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని శివభక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఘన నివాళి



మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

పాపన్నపేట(మెదక్): మెదక్ మాజీ ఎమ్మెల్యే దివంగత నారాయణరెడ్డి 24 వర్దంతి శుక్రవారం ఆయన స్వగ్రామమైన యూసుఫ్‌పేటలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన సమాధి వద్ద మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, మెదక్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ యేసురెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ నర్సింలుగౌడ్, కొత్తపల్లి సొసైటీ మాజీ డైరెక్టర్ వెంకోబ, మధుసూదన్ రెడ్డి, బుజంగరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి పాల్గొని నివాళులర్పించారు.

బగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు



అమ్మవారిని దర్శించుకుంటున్న న్యాయమూర్తి

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ శక్తిపీఠం అమ్మవారిని శుక్రవారం పలువురు దర్శించుకున్నారు. నర్సాపూర్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి అనితతో పాటు శేర్‌లింగంపల్లి ఏసీపీ సురేందర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. దీంతో ఆలయ పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశా రు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, అర్చకుడు సంతోష్‌శర్మ, ఆలయ నిర్వాహకులు సూర్యకుమార్‌గౌడ్, నాయకులు కొండల్, అశోక్, పోచగౌడ్, రాజు ఉన్నారు.

విద్యార్థుల ప్రతిభను వెలికితీయాలి



విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలు

శివ్వంపేట(నర్సాపూర్):విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను వెలికి తీసుకురావాలని హెచ్‌ఎం రాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దగొట్టిముక్ల ఉన్నత పాఠశాలలో బీవీఆర్‌ఐటీ కళాశాల విద్యార్థులతో థింక్ అండ్ మేక్‌లో భాగంగా 8, 9 తరగతి విద్యార్థులకు సైన్స్‌కు సంబంధించి పలు పరికరాలు తయారు చేయించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వచ్చేందుకు అస్కారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహసీన, బాబా, రాజు, రామకృష్ణ, మానస, తదితరులు ఉన్నారు.

న్యూస్‌క్లిప్ షేర్‌చేశాడని దాడి

చిన్నశంకరంపేట(మెదక్): పురుగు మందుల దుకాణంపై వచ్చిన న్యూస్‌క్లిప్‌ను వాట్సాప్ గ్రూప్‌ల్లో షేర్ చేశాడని యువకుడిపై దుకాణాదారుడు దాడి చేసిన సంఘటన నార్సింగి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. నార్సింగి మండల కేంద్రానికి చెందిన మీసేవ నిర్వాహకుడు భూపతిరాజ్‌పై అదే గ్రామానికి చెందిన శిర్న వెంకటేశం కర్రతో దాడిచేశాడు. దీంతో భూపతిరాజు నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కాగా నార్సింగికి చెందిన శిర్న వెంకటేశం చిన్నశంకరంపేటలో పురుగుమందుల దుకాణం నిర్వహిస్తున్నాడు. ఈ దుకాణంలో పురుగు మందులు కొనుగోలు చేసిన రైతు పంట పోలంలో స్ప్రే చేయగా, పంటంత ఎండిపోయింది. ఇదే వార్త వివిధ దినపత్రికల్లో రాగా వాటిని భూపతి రాజు నార్సింగిలోని వాట్సాప్ గ్రూప్‌ల్లో షేర్ చేశాడు. తన దుకాణంపై వచ్చిన వార్తల క్లిప్పింగ్‌లు ఎందుకు షేర్ చేశావని బెదిరించడంతో పాటు దాడికి పాల్పడినట్లు భూపతిరాజు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

గృహజ్యోతి ప్రారంభం



హవేళిఘణాపూర్(మెదక్): గృహజ్యోతి స్కీమ్ బిల్లును అందిస్తున్న విద్యుత్ సిబ్బంది



వెల్దుర్తి(తూప్రాన్): లబ్ధిదారులకు జీరో బిల్లును అందిస్తున్న విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్లు



నిజాంపేట(మెదక్): జీరో విద్యుత్ బిల్లును అందిస్తున్న అధికారులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటతో పాటు పలు గ్రామాల్లో శుక్రవారం గృహజ్యోతి కార్యక్రమాన్ని ఏఈ దుర్గప్రసాద్ ప్రారంభించారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌కు సంబంధించి జీరో బిల్లులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఏఈ దుర్గప్రసాద్ మాట్లాడుతూ.. అర్హత ఉండి జీరో బిల్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. విద్యుత్ కనెక్షన్ నంబర్లకు ఆధార్ కార్డు, తెల్లరేషన్ కార్డు జతచేసి ఎంపీడీఓ కార్యాలయంలో గృహజ్యోతి పథకంకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది సురేశ్, దేవా, సాయిగౌడ్, తదితరులు ఉన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంతో పాటు చల్మెడ గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వ ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకాన్ని విద్యుత్ శాఖ ఏఈ గణేశ్ ఆధ్వర్యంలో 200 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను ప్రారంభించారు. ఈ మేరకు గ్రామాల్లో గృహజ్యోతిలో భాగంగా విద్యుత్ రీడింగ్ తీసుకున్నారు. కార్యక్రమంలో లైన్ మెన్ బైరీ రమేశ్, భూమయ్య, సంజీవ్, మునిరాజు, స్వామి, సురేశ్, చల్మెడ తాజా మాజీ సర్పంచ్ నర్సింహరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): ఆరు గ్యారంటీ పథకాల్లో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహజ్యోతి పథకాన్ని మండలంలోని ఆరెగూడెం, వెల్దుర్తి గ్రామాల్లో విద్యుత్ అధికారులు ప్రారంభించారు. దీంతో విద్యుత్ ఏఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది 200లోపు యూనిట్లు విద్యుత్ వినియోగించిన లబ్ధిదారులకు జీరో బిల్ అందజేశారు.

హవేళిఘణాపూర్(మెదక్): మండల కేంద్రం హవేళిఘణాపూర్‌లో ప్రభుత్వం చేపట్టిన గృహజ్యోతి స్కీమ్ బిల్లులను లబ్ధిదారులకు ట్రాన్స్‌కో ఏఈ వినోద్ ఆధ్వర్యంలో అందజేశారు.

తూప్రాన్: గృహజ్యోతి అర్హులైన వారికి విద్యుత్‌శాఖ డీఈ కార్యాలయంలో ఆవరణంలో శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీఈ రాజేందర్, ఏడీఈ రాజమల్లేశం, ఏఈలు వరహాలబాబు, కృష్ణ, దుర్గాప్రసాద్, వెంకటేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.



శివ్వంపేటలో..



తూప్రాన్‌లో గృహజ్యోతి అర్హులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

సీఎం సహాయనిధితో పేదలకు మేలు



ఎల్‌ఓసీని అందిస్తున్న నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి రాజిరెడ్డి

నర్సాపూర్: సీఎం సహాయ నిధితో పేదలకు మేలు జరుగుతుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అంతారం గ్రామానికి చెందిన గొల్ల రాంలుకు రూ.75వేల విలువ చేసే ఎల్‌ఓసీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి సీఎంఆర్‌ఎఫ్ నుంచి ఎంతో మంది పేదలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారని అన్నారు. అనారోగ్యం పాలైన వారికి సైతం ఎల్‌ఓసీ అందచేసి వైద్యం పొందేందుకు సహకారం అందిస్తున్నారని చెప్పారు. ఆయన వెంట ఎన్‌ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు హర్షవర్దన్, అంతారం మాజీ సర్పంచ్ అశోక్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

ఆస్తి పన్నుపై 90 శాతం వడ్డీ మాఫీ

మున్సిపల్ కమిషనర్ ఖాజా మోజియోద్దీన్

తూప్రాన్: పట్టణ వాసులకు ఆస్తి పన్నుపై 90 శాతం వడ్డీ మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మున్సిపల్ కమిషనర్ ఖాజా మోజియోద్దీన్ శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీల్లో ప్రాపర్టీ ట్యాక్స్ బకాయిలపై విధించిన వడ్డీలో 90 శాతం మాఫీచేస్తూ ఎంఏయూడీ ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి చెందిన వడ్డీ మాఫీ 90 శాతం చేస్తున్నట్లు, మిగతా 10 శాతం వడ్డీని వన్ టైమ్ సెటిల్ మెంట్(ఓటీఎస్)లో భాగంగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. జీఓ జారీకి ముందు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2024 మార్చి వరకు వడ్డీ/పెనాల్టీలతో సహా మొత్తం ఆస్తి పన్ను బకాయిలు చెల్లించిన పన్ను చెల్లింపుదారులందరికి కూడా ఈ స్కీమ్ వర్తిస్తుందని వివరించారు. వారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. చెల్లించిన 90 శాతం వడ్డీ భవిష్యత్ (తదుపరి)బిల్లులో సర్దుబాటు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కొప్పోల్ జాతర ఏర్పాట్ల పరిశీలన



జాతర ఏర్పాట్లు పరిశీలిస్తున్న అధికారులు

పెద్దశంకరంపేట(మెదక్): మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలోని కొప్పోల్ ఉమాసంగమేశ్వర దేవాలయ ఉత్సవాల సందర్భంగా నిర్వహించే జాతర ఏర్పాట్లను ఎస్‌ఐ శంకర్, ఆర్‌ఐ.శరనప్ప, ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. శుక్రవారం ఆలయ పరిసరాల్లో బండ్లు తిరిగే ప్రాంతం, వాహనాల పార్కింగ్, కోనేటి వద్ద జాగ్రత్తలతో పాటు క్యూలైన్‌ల ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి విఠల్‌నాయక్, మాజీ సర్పంచ్‌లు అనంతరావు, శంకరయ్య, నాయకులు ఉన్నారు.

స్టాక్ రికార్డులు నమోదు చేయండి



ఫెర్టిలైజర్ దుకాణంలో తనిఖీ చేస్తున్న ఏడీఏ

చిన్నశంకరంపేట(మెదక్): ఫెర్టిలైజర్ దుకాణాల్లో ఎరువుల వివరాలు ఎప్పటికప్పుడు ఈ పాస్ సిస్టంలో నమోదు చేయాలని ఏడీఏ విజయనిర్మల సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆగ్రోస్ ఫెర్టిలైజర్ షాపులో తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఈ పాస్ సిస్టంలో నమోదు చేసిన స్టాక్‌కు దుకాణంలో ఉన్న ఎరువుల నిల్వలను పరిశీలించారు. క్రయ, విక్రయాలు రికార్డు చేయాలని, రైతులకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని చెప్పారు. యూరియా తగినంత అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆమె వెంట ఏఓ లక్ష్మి, ప్రవీణ్ ఉన్నారు.

బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే చర్యలు తప్పవు

హవేళిఘణాపూర్(మెదక్): బాల్య వివాహాలు చేస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హవేళిఘణాపూర్ ఏఎస్‌ఐ రాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శమ్నాపూర్ రాజరాజేశ్వరస్వామి గుట్టపై రామాయంపేట మండలం గొల్పర్తికి చెందిన యువతి, మెదక్ మండలం పాతూర్‌కు చెందిన యువకుడితో పెళ్లి చేసుకుంటున్నారన్న సమాచారం మేరకు హవేళిఘణాపూర్ పోలీసులు వెళ్లి వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని బాల్య వివాహాలు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇదిలా ఉండగా ఈ విషయంపై ఐసీడీఎస్ అధికారులకు మాత్రం సమాచారం లేకపోవడం గమనార్హం.

ఏప్రిల్ 17న పుత్ర కామేష్టి యాగం

నర్సాపూర్: ఏప్రిల్ 17న పుత్ర కామేష్టి యాగం నిర్వహించనున్నామని పట్టణంలోని సువిజ్ఞాన ఆశ్రమం వ్యవస్థాపకుడు ఆచార్య సత్యవీర్ తెలిపారు. చైత్రమాసం పుష్యమి నక్షత్రం, శ్రీరామ నవమిని పురస్కరించుకొని ఏప్రిల్ 17న తమ ఆశ్రమంలో పుత్ర కామేష్టి యాగం నిర్వహిస్తామని అన్నారు. సంతానం కోరుకునే దంపతులు యాగం పాల్గొని సత్ఫలితాలు పొందవచ్చని, ఆసక్తి ఉన్న దంపతులు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని ఆయన సూచించారు. పేర్లను 79817 50006, 92488 28666 మొబైల్ నంబర్ల ద్వారా నమోదు చేయించుకోవాలని కోరారు.

పాఠశాల తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ రవిశ్వర్‌గౌడ్

హవేళిఘణాపూర్(మెదక్): మండల పరిధిలోని కొత్తపల్లి, వాడి పాఠశాలలను ఎంపీడీఓ రవిశ్వర్‌గౌడ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో నెలకొన్న సమస్యలను, విద్యార్థుల వసతుల కల్పన కోసం ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. మండలంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఎంపీడీఓ వెంట ఏపీఓ రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షుడు మధుశేఖర్

రేగోడ్(మెదక్): సంగారెడ్డిలో ఈనెల 10న నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని వీరశైవ లింగాయత్ సమాజం జిల్లా అధ్యక్షుడు మధుశేఖర్ కోరారు. మండల కేంద్రం రేగోడ్‌లో శుక్రవారం మహిళా దినోత్సవ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజం అధ్యక్షుడు బిజిలిపురం చిన్న వీరప్ప, హన్మంతు, సంగప్ప, మల్లికార్జున్, అంజయ్య, అడివప్ప, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఇనాం భూములకు పట్టాలివ్వండి

సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశ్



వినతిపత్రం అందిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశ్

రేగోడ్(మెదక్): దళిత రైతులకు ఇనాం భూముల పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లేశ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రం రేగోడ్ తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ బాల్‌లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడేళ్ల క్రితమే రేగోడ్ గ్రామంలో 40 కుటుంబాలు తమ స్వాధీనంలో ఉన్న ఇనాం భూములకు పట్టా సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతూ అన్ని ధ్రువ పత్రాలను అధికారులకు ఇచ్చారని చెప్పారు. నేటి వరకు సమస్య పరిష్కరించడంలేదని, అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్యను పరిష్కరించకపోతే జిల్లా కలెక్టరెట్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.డి సర్దార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్, ఇనాం భూముల బాధితులు బేగరి శంకర్, మాణిక్యం, శేఖర్, లక్ష్మయ్య, అడివెమ్మ, నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణాలను త్వరగా పూర్తిచేయండి

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి



సీసీరోడ్డు పనులను ప్రారంభిస్తున్న రాజిరెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టిన రోడ్డు నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి అన్నారు. ఈ మేరకు మాసాయిపేట మండలానికి సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.40 లక్షలు మంజూరుకాగా శుక్రవారం మాసాయిపేట వడ్డెర కాలనీలో రూ.20 లక్షలతో పనులకు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ పనులను చేపడుతున్న సంబంధిత గుత్తేదార్లు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా నాయకులు నరేందర్‌రెడ్డి, నాయకులు నాగరాజు, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ సభకు సమాయత్తం



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

మనోహరాబాద్(తూప్రాన్): సంగారెడ్డిలో ఈ నెల 5న జరిగే ప్రధాని మోదీ సభకు కార్యకర్తలు తరలి రావాలని బీజేపీ మండలాధ్యక్షుడు నరేందర్‌చారి, గజ్వేల్ నియోజకవర్గ కో-కన్వీనర్ మహేశ్ కార్యకర్తలను కోరారు. శుక్రవారం మండలంలోని కాళ్లకల్ గ్రామంలో కార్యకర్తలతో ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరేశ్‌గౌడ్, కుమ్మరి కృష్ణ, హరిబాబుగౌడ్, సాయికిరన్, రాజేశ్, శ్రీశైలం, శంకర్‌గౌడ్, కిరణ్, మురళి, చిన్న మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటలకు దూరంగా క్రీడా ప్రాంగణం



వృథాగా చిన్నఘనాపూర్ క్రీడా ప్రాంగణం

కొల్చారం(నర్సాపూర్): గ్రామీణ ప్రాంతాల్లోని యువకులకు క్రీడలపై ఉన్న ఆసక్తిని మరింతగా మెరుగుపరచాలనే లక్ష్యంగా తెలంగాణ క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారు. కానీ దానికి భిన్నంగా మండలంలోని చిన్నఘనాపూర్ గ్రామ శివారులోని క్రీడా మైదానం వృథాగా ఉంది. గ్రామానికి నాలుగు కిలో మీటర్ల దూరంలోని, నీటిపారుదల శాఖ భవనం పక్కన ఏర్పాటు చేసిన మైదానానకి క్రీడాకారులు వెళ్లేందుకు ఆసక్తికి చూపకపోవడంతో క్రీడా ప్రాంగణం ప్రస్తుతం నిరుపయోగంగా దర్శనమిస్తుంది.

ఘనంగా స్వయంపాలన దినోత్సవం



పెద్దశంకరంపేట(మెదక్): కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో విద్యార్థులు



నిజాంపేట(మెదక్): రాంపూర్‌లో ప్రాథమిక పాఠశాలలో..

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిధిలోని కొత్తపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని మండల నోడల్ అధికారి వెంకటేశం, కాంప్లెక్స్ హెచ్‌ఎం సుభాష్, హెచ్‌ఎం సుమంగళ, ఉపాధ్యాయులు ప్రసన్న, బాలచందర్ పర్యవేక్షించారు.

నిజాంపేట(మెదక్): మండలంలోని రాంపూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో స్వయంపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పరశురాములు, ఉపాధ్యాయులు కవిత, సృజన, సవిత, సంజన పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ అంబలి కేంద్రం ప్రారంభం

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని బొరంచమ్మ, సరస్వతి ఆలయ సముదాయం ద్వారా నిర్వహించనున్న అంబలి కేంద్రాన్ని చైర్మన్ చంద్రపాల్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చే ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టినందుకు ఆలయ కమిటీని ప్రత్యేకంగా ప్రశంసించారు. కార్యక్రమంలో కమిటీ బాధ్యులు ఈరంటీ నారాయణ, ఊట్కూరి విరేశం, జంగిటి పరమేశ్వర్, మ్యాడం బలరాం, అర్చకులు గణేశ్ పాల్గొన్నారు.

◆ మద్యం అమ్ముతున్న కిరాణషాపు యజమానిపై కేసు

చేగుంట(తూప్రాన్): కిరాణషాపులో మద్యం విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారంతో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ సీఐ నరేందర్ దాడి చేసి కేసు నమోదు చేశారు. మండలంలోని బోనాల్ గ్రామంలో శుక్రవారం వీరభద్ర కిరాణ షాపులో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 60 బాటిల్ల మద్యం, ఆరు బాటిళ్ల బీరును స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమానిపై కేసు నమోదు చేసినట్లు సీఐ నరేందర్ తెలిపారు. అక్రమంగా బెల్టుషాపుల్లో మద్యం విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని టాస్క్‌ఫోర్స్ సీఐ పేర్కొన్నారు.

◆ ఆలయ అర్చకుడు రమణయ్య మృతి



తూప్రాన్: పట్టణ సమీపంలోని కూర్మ నర్సింహస్వామి ఆలయ అర్చకుడు రమణయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో పట్టణ ప్రజలు, భక్తులు సంతాపం తెలిపారు.

◆ వైభవంగా పెద్దమ్మ కల్యాణోత్సవం

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి ఆలయ ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. శుక్రవారం పెద్దమ్మతల్లి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ఓడిబియ్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖాజాపూర్ గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు, కాంగ్రెస్ నాయకులు సుప్రభాతరావు, సత్యనారాయణ పాల్గొన్నారు.

◆ చేగుంట వాసికి లెక్చరర్ ఉద్యోగం



చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటకు చెందిన శైలజ గురుకుల జూనియర్ లెక్చరర్‌గా ఎంపికైంది. చేగుంటలో ఓ ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న శైలజ గురువారం రోజున ప్రభుత్వం ప్రకటించిన గురుకుల లెక్చరర్‌గా ఎంపికైనట్లు జాబితాలో వచ్చింది.

◆ నివాళి

మెదక్ మున్సిపాలిటీ: ఎస్సీ వర్గీకరణ పోరులో అమరులైన మాదిగ అమరవీరులకు శుక్రవారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, ఎంఈఎఫ్ కమిటీల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు మురళి, పాతూర్‌రాజు, సంజీవులు, శేఖర్, సతీష్, కిరణ్, ప్రభాకర్, ఆనంద్, ప్రవీణ్, కుమార్, రవి, సుధాకర్, కిశోర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

◆ వర్గీకరణ సాధించేవరకు ఉద్యమం

కొల్చారం(నర్సాపూర్): ఎస్సీ వర్గీకరణ సాధించేవరకు ఉద్యమాన్ని ఆపేది లేదని ఎమ్మార్పీఎస్ నాయకుడు మహేశ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సంగాయిపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాదిగల అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహించారు. వర్గీకరణ పోరులో అమరులైన వారికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మల్లయ్య, మహేశ్, జాన్, ప్రతాప్, కుమార్, మధు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

◆ గొర్రెల మందపైకి దూసుకెళ్లిన బొలెరో వాహనం

హవేళిఘణాపూర్(మెదక్): బొలెరో వాహనం గొర్రెల మందపైకి దూసుకెళ్లగా రెండు గొర్రెలు మృతి చెందగా, గొర్రెల కాపరికి గాయాలైన శుక్రవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. రామాయంపేట మండలంలోని అక్కన్నపేటకు చెందిన గొర్రెల కాపరులు మేత కోసం వెళ్లి, తిరిగి మెదక్ వైపు వస్తుండగా వెనక నుంచి వస్తున్న బొలెరో వాహనం ఢీకొని రెండు గొర్రెలు మృతి చెందాయి. గొర్రెల కాపరి శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి.